విప్రవరేణ్యులు వేదపఠనం చేస్తున్నారు. మంగళ తూర్యారవములు మిన్ను ముట్టుతున్నాయి.

విలాస విలాసినీ జనం వెంట నడవగా, మంత్రి సామంత దండనాయకులు పరివేష్టించగా పెద కృష్ణప్ప నాయనయ్య సభాభవనానికి విజయం చేస్తున్నాడు. ఎటు చూసినా నవ చైతన్యం. ఎవరిలో చూసినా పండగ సంబరం.

ఆనాడు ,పెద కృష్ణప్ప నాయనింవారి పట్టాభిషేక మహోత్సవం. ఆయన సకలాభరణ భూషితుడు; తెల్లని పట్టు పుట్టములు ధరించాడు. చూడ ముచ్చట గొలుపుతున్నాడు.

ఆయన కొలువుకూటం ప్రవేశించాడు. వెంటనే అక్కడ సమావేశమైన ప్రముఖులు ఆనందోత్సాహాలతో జయజయ ధ్వానాలు చేశారు. రెండు మూడు నిమిషములదాకా అంతులేని కోలాహలం.



# సింహళవిజయం. డాక్టర్ చల్లా రాధాకృష్ణశర్మ

## చారిత్రక కథ :

ఆ ఉత్సవాన్ని పురస్కరించుకుని కొలువు కూటం చాలా మనోహరంగా అలంకరించబడింది. గోడలమీద ముద్దులు మూటగట్టే చిత్రాలు చిత్రించబడ్డాయి. సువాసనలు వెలార్చే సుమహారములు ద్వారాలకు వేలాడగట్టారు. సభా భవనం మధ్య సింహాసనం చుక్కలలో చంద్రునిలా ప్రకాశిస్తోంది. దానికి ఇరువైపులా ఉన్నతాసనములు. రాజబంధువులు. మంత్రులు. సామంతులు. దండనాథులు వాటిని అలంకరిస్తారు. ఉత్సవాలోన కుతూహలంతో వేంచేసిన నగర ప్రముఖులకోసం కూడా తగిన ఏర్పాట్లు చేశారు.

సింహపీఠిని అలంకరించేందుకు ముందు సభాభవనంలోని చిత్రరాజములకు తలమానికంగా వెలుగొందుతున్న శ్రీ మీనాక్షీ సుందరేశ్వరుల చిత్రానికి పెదకృష్ణప్ప నాయనయ్య సభక్తికంగా అంజలి ఘటించాడు. అయిదారు క్షణాలుధ్యాననిమగ్నుడయ్యాడు. ఆయనవెంట దళవాయి ప్రధాని అరియనాథ మొదలి వున్నాడు. ఆ మహామంత్రి దోవ చూపుతూ వుండగా, ఆయన సింహాసనం సమీపించాడు.

అంతలో పట్టాభిషేకానికి నిర్ణయించబడిన సుముహూర్తం సమీపించింది. పురోహితులు పెద కృష్ణప్పనాయనయ్యను వేదోక్తంగా ఆశీర్వదించసాగారు. అరియనాథ మొదలి అభీష్టం అనుసరించి ఆయన సింహాసనం అలంకరించాడు. వెంటనే మంగళ వాద్యాల ఘోష భూనభోంతరాళములు వ్యాపించింది. సదస్యులు హర్షధ్వానాలు చేశారు.

అనంతరం అందరూ వినేలా అరియనాథ మొదలి స్వర్ణపట్టమును ఇలా చదివాడు:

"మహాజనులారా!

ఆరుహన్నిబ్బరగండ బిరుద విరాజితులూ, మధుర నాయక రాజ్య స్థాపకులూ అయిన శ్రీశ్రీ విశ్వనాథ్ నాయనయ్యవారు మన దురదృష్టంవల్ల దైవికం చెందినారు. వారి కుమారులూ, శ్రీ మీనాక్షీ సుందరేశ్వరుల స్థిరతర కరుణా కటాక్ష సంపాదితులూ అయిన శ్రీశ్రీ పెదకృష్ణప్ప నాయనయ్యవారు నేటినుంచీ రాజ్యానికి వచ్చినారు. వారికి సకలాయురారోగ్య భాగ్యములు కలగగలందులకు మీనాక్షీ సుందరేశ్వరులను ప్రార్థిస్తున్నాను." తర్వాత వంది మాగధులు బిరుదావళి చదవడం మొదలుపెట్టారు.

"స్వస్తిశ్రీ కాశ్యపాభిఖ్య గోత్ర
ఆరుహన్నిబ్బర గండ బిరుద విరాజిత
శ్రీ విశ్వనాథాన్వయాంబోధి చంద్ర
శ్రీ మత్కాంచీపురవరాధీశ్వర
మోకాలి పట్టవర్ధన
సమయద్రోహర గండ
ఐలావలీ పురవరా ధీశ్వర
తిరువడిక్షత్రవ
దక్షిణ మహా సముద్రాధీశ్వర
శ్రీ మత్పాండ్య మండలాధీశ్వర
పెద కృష్ణప్ప నాయకేంద్ర

భూలోక దేవేంద్ర
కీర్తి సాంద్ర
రాజాధిరాజ మహారాజ
జయ విజయీభవ. దిగ్విజయీభవ!"

ఆ తర్వాత పాండ్య మండలాధీశ్వరుని సామంతు లనదగిన డెబ్భయి యిద్దరు పాళెగార్లు పెదకృష్ణప్ప నాయనయ్యవారికి కానుకలు సమర్పించి తమ ప్రభుభక్తిని తెలియజేశారు. సేనా నాయకులూ ప్రముఖ రాజోద్యోగులూ తమ రాజభక్తి ప్రకటించారు.

పట్టాభిషేక మహోత్సవం పరిసమాప్తమయింది.

అరియనాథమొదలి వెంట నడవగా పెదకృష్ణప్పనాయనయ్య సభాభవనం వీడి అంతఃపురానికి బయలుదేరాడు.

ఆనాడు మధురానగరంలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిగాయి. పెదకృష్ణప్పనాయనయ్య పరివార సమేతుడై శ్రీ మీనాక్షీ సుందరేశ్వరుల ఆలయానికి వెళ్ళాడు. అమ్మవారినీ అయ్యవారినీ సేవించాడు. తన తండ్రి విజయనగరం నుంచి తెచ్చి ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహాన్నీ మరికొన్ని విగ్రహాలనూ పూజించాడు. ఆ తర్వాత ఆలయంలో జరిగే వివిధ ఉత్సవాలను గురించిన విశేషాలను అడిగి తెలుసుకున్నాడు. గుడిలో ఆయన అంతసేపు కాలం గడపడం చూసి ఆలయాధికారులు సంభ్రమాశ్చర్యాలు చెందారు.

"ప్రభువులు దైవభక్తులు కావడం మన భాగ్యవిశేషం" అన్నాడు ఒక ప్రముఖుడు.

"అవును. తండ్రిని మించిన దైవభక్తులు" అన్నాడు అరియనాథమొదలి.

అనంతరం అర్చకులిచ్చిన ప్రసాదాలు స్వీకరించి, పెదకృష్ణప్ప నాయనయ్య అంతఃపురానికి బయలుదేరాడు.

## 2

"ప్రభువులకు జయం."

"విశేషా లేమిటి?"

"ఏమని చెప్పను ప్రభూ? ప్రభువుల్ని ప్రతిఘటించేందుకు తుంబిచ్చినాయకుడు యుద్ధ ప్రయత్నాలలో మునిగి వున్నాడని విన్నాను."

"అలాగా!"

పెద కృష్ణప్ప నాయనయ్య ఆశ్చర్యచకితుడయ్యాడు. "ఎవరు! తుంబిచ్చి నాయకుడా!" అన్నాడు.

"అవును ప్రభూ."

"సరే. నువ్వు వెళ్ళు. ఎప్పటికప్పుడు వార్తలు తెలియజేస్తూ వుండు."

దళవాయి ప్రధాని అరియనాథమొదలి అన్న తర్వాత, "చిత్త"మంటూ ఆ వార్తాహరుడు నిష్క్రమించాడు.

"ఎవరక్కడ?"

"ప్రభూ" అంటూ ఒక సేవకుడు లోపలికి వచ్చాడు.

"దళవాయి పెదకేశవప్పనాయడుగారిని మేము పిలుస్తున్నామని చెప్పు."

"చిత్తం ప్రభూ."

పెద కృష్ణప్ప నాయనయ్య ఆలోచనా నిమగ్నుడయ్యాడు.

"తమ తండ్రిగారు ప్రవేశపెట్టిన పాళెపు విధానం వల్ల రాజ్యంలో శాంతి భద్రతలు సుస్థిర మవుతాయనీ. పాండ్యరాజుల సంతతివారందరూ తృప్తిచెందుతారనీ అనుకున్నాను...." అరియనాథ మొదలి అన్నాడు. ఆయన మాటల్లో నిరుత్సాహం గూడు కట్టుకుంది.

"మేమూ అలాగే అనుకున్నాం. ఈ విధానం గురించి మా నాన్నగారు రెండు మూడు రాత్రులు మాతో చర్చించారు.... పాండ్యరాజుల సంతతివారు తృప్తి చెందితే, రాజ్యంలో కలహాలూ అవేమీ ఉండవని గట్టిగా వారితో మేము వాదించాము. కాని యిప్పుడు తుంబిచ్చినాయకుడు తిరుగుబాటుకి సన్నాహాలు చేస్తున్నాడంటే, మనపట్ల యింకా యీ పాండ్య మండలంలోని వారికి సదభిప్రాయం ఏర్పడలేదన్నమాట...." పెదకృష్ణప్పనాయనయ్య అన్నాడు.

"మీరేమీ నిరుత్సాహ పడకండి. తుంబిచ్చి నాయకుడు ప్రభువులతో అనవసరంగా కయ్యానికి కాలుదువ్వుతున్నాడు...."

"అటువంటివారు చివరికి ఎలాగూ తగిన శిక్ష అనుభవిస్తారు. కాని అది కాదు నా చింత. శాంతిభద్రతలు స్థాపించడం కోసం మంచి పను లెన్నో చేసినా, కొందరు పాళెగార్లు మనల్ని యింకా శంకించడం చూస్తుంటే కొంచెం నిరుత్సాహం కలిగిన మాట నిజమే...."

"మీరు నిశ్చింతగా వుండంకి. తుంబిచ్చి నాయకుడికి తగిన గుణపాఠం నేర్పంది నేను నిద్రపోను...."

"ప్రభువులకు జయం"

"ఎవరు?"

"ప్రభువుల దర్శనార్థం సైన్యాధక్ష్యులు వచ్చివున్నారు."

"వెంటనే ప్రవేశపెట్టు."

ముకుళితహస్తుడై దళవాయి పెద కేశవప్పనాయడు లోపలికి వచ్చాడు. ఆయన్ని సాదరంగా చూశాడు పెద కృష్ణప్పనాయనయ్య. దళవాయి ప్రధాని అభిమతానుసారం దళవాయి ఆయన చెంతనే ఆసీనుడయ్యాడు.

"ప్రభువుల్ని ప్రతిఘటించే ప్రయత్నంలో వున్నాడట తుంబిచ్చినాయకుడు. ఇనక మనమూ మన ప్రయత్నంలో వుండాలి. ద్రోహాలకు తగినశాస్తి చెయ్యడమే మన విధ్యుక్తధర్మం." అన్నాడు దళవాయి ప్రధాని.

"నిస్సందేహంగా."

"మన సైన్యాలను ఆయత్తపరచండి. ఈ విషయాన్ని మన మిత్రులకు తెలపండి"

దళవాయి పెదకేశవప్పనాయడు ఆవేశంతో అన్నాడు. "మీరన్నట్లు ద్రోహాలకు తగిన శాస్తి చెయ్యవలసిందే. ఆ రోజు నిండు సభలో తుంబిచ్చి నాయకుడు ప్రభువులపట్ల తన భక్తి విశ్వాసాలు ప్రకటించాడు. అంతలోనే అదంతా మరిచిపోయి తిరుగుబాటుకి పాల్పడ్డాడా!...."

"ఈ తిరుగుబాటుకి అతనొక్కడే కారణమనుకోను. మరికొందరు పాళెగార్లు కూడా అతనికి అండగా నిలబడి వుండవచ్చు...."

"కావచ్చు. సింహళంలోని కండిని పరిపాలించే అతను తుంబిచ్చి నాయకుడికి మిత్రుడని విన్నాను. అటువంటి వారి సహాయమూ వుండవచ్చు." అన్నాడు పెద కృష్ణప్ప నాయనయ్య.

అవునన్నట్లుగా తల ఊపాడు దళవాయి ప్రధాని.

"అతని పక్షం ఎందరు నిలిచినా,

---

### సందియము

జఠర రసమేల స్రవియించు జఠరగ్రంధి?
అడవిలో యేల నివసించు నడవి పంది?
ఎల పిచికుక్క కరచు? కాకేల యరచు?
ఎల తలమీద వెంట్రుకలిన్ని మొలుచు?

[దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి "కృష్ణపక్షం"లోని "ఏల ప్రేమింతును" అనే ఖండికకు పారడీ]

—జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

## మద్రాసు భావకవి ప్రణయ గీతం

ప్రేయసీ!
నువ్వు రాయపురానివి
నేను పాతచాకలిపేటను
నువ్వు రాయపేటవు,
ముత్యాలపేటవు.
కోమటేశ్వరంపేటవు.
నేను చట్‌పట్‌ను
నువ్వు త్యాగరాయనగరువి!!
నేను, చింతాద్రి పేటను
ప్రేయసి

— రుక్మిణీనాథశాస్త్రి.
అక్టోబరు 1941
సేకరణ : వసుమూర్తి

విజయం మాత్రం మనదే. ఇటువంటి తిరుగుబాట్లు భవిష్యత్తులో తల యెత్తేందుకు వీలులేకుండా ప్రభువులు ద్రోహుల్ని కఠినంగా శిక్షించాలని నా మనవి." దళవాయి మాటల్లో ఆవేశం ఇంకా తగ్గలేదు.

రెండు క్షణాలు మౌనం వహించిన దళవాయి ప్రధాని నవ్వుతూ అడిగాడు. "అయితే మీ వుద్దేశంలో ఆ కఠినశిక్ష ఎలా వుండాలంటారు?"

"శిరచ్ఛేదనం" తడుముకోకుండా ప్రత్యుత్తరమిచ్చాడు దళవాయి.

పెదకృష్ణప్ప నాయనయ్య అంత సంతోషంగా కనిపించలేదు.

"ప్రభువులు సందేహిస్తున్నట్లున్నారు.. కాని యీ విషయంలో ప్రభువులు కనికరం వహించడం శ్రేయస్కరం కాదని నేనూ భావిస్తున్నాను. ఈ తిరుగుబాట్లు తలయెత్తకుండా వున్నప్పుడే రాజ్యంలో శాంతి సుస్థిరంగా వుండగలదని నా అభిప్రాయం" అన్నాడు దళవాయి ప్రధాని.

"సరే, అలాగే కానీండి" అన్నాడు పెదకృష్ణప్ప నాయనయ్య కొంచెం అనిష్టంగా.

పెదకృష్ణప్ప నాయనయ్య తుంబిచ్చి నాయకునితో యుద్ధం ప్రకటించాడు.

దళవాయి పెదకేశవప్పనాయని నాయకత్వం కింద మధుర సైన్యాలు కదిలాయి. ఆయన కుమారుడు చిన కేశవప్పనాయడు కూడా యుద్ధంలో పాల్గొన్నాడు. స్వామి భక్తులైన బంగారు నాగుల నాయడు, తోరయూరు నరసింహ నాయడు, తుపాకుల రామకృష్ణ నాయడు మొదలైన కొందరు పాళెగార్లు మధుర పక్షం వహించారు.

యుద్ధం ప్రారంభమయింది. ఇరువైపుల వారు ధైర్యోత్సాహాలు ప్రకటించసాగారు. చూస్తుండగానే భయంకరంగా తయారయింది. జయాపజయాలు నిర్ణయించడం కష్టమయింది. ఆ సమయంలో దళవాయి పెద కేశవప్ప నాయడు వీరస్వర్గం అలంకరించాడు. తుంబిచ్చినాయకుని ఉత్సాహానికి రెక్కలు వచ్చాయి. అతనికే విజయం లభించింది.

పెద కేశవప్పనాయని మరణవార్త విమిషాలమీద మధురలో పాకిపోయింది. దళవాయి ప్రధాని కంటతడి పెట్టాడు. పెదకృష్ణప్ప నాయనయ్య హృదయం శోకార్ణవమయింది.

తుంబిచ్చి నాయకునితో యుద్ధం మళ్ళీ ప్రకటించబడింది. చిన కేశవప్ప నాయడు సైన్యాధ్యక్షుడిగా నియమితుడయ్యాడు. అతనిలో ప్రతీకారవాంఛ బుసలు కొట్టసాగింది. మధ్యాహ్నపు మార్తాండునిలా అతను యుద్ధభూమిలో వెలిగిపోతున్నాడు. మొక్కవోని ధైర్యసాహసాలు ప్రదర్శించి పోరాడసాగాడు తుంబిచ్చినాయకుడు. మహాభయంకరంగా సాగిన ఆ యుద్ధంలో తుంబిచ్చినాయకుడు దళవాయి చిన కేశవప్ప నాయడికి పట్టుబడ్డాడు. తన తండ్రి మరణం ఒక వైపు, ప్రభువుల ఆజ్ఞ మరోవైపు అతన్ని కోపవివశునిగా చేశాయి. తుంబిచ్చి నాయకుడి తల ఛేదించబడింది. ఆ విషాద దృశ్యం చూసి అతనికి అండగా నిలబడిన వారందరూ తల్లడిల్లిపోయారు.

విజయం లభించినందుకు పెద కృష్ణప్ప నాయనయ్య సంతోషించాడు. నిండు కొలువులో ప్రముఖుల సమక్షంలో ఆయన చిన కేశవప్పనాయుణ్ణి ఘనంగా సత్కరించాడు.

సదస్యులందరూ చిన కేశవప్పనాయుణ్ణి వేనోళ్ళ కొనియాడుతూ వుండగా, పెదకృష్ణప్పనాయనయ్యవారి సహజ గంభీర స్వరం వినవచ్చింది. కొలువు కూటం మౌన ముద్ర దాల్చింది.

"దళవాయి ప్రధానిగారూ...."

"ప్రభూ."

"తుంబిచ్చి నాయకుడిగారికి సంతానం వుందని విన్నాము...."

"ఇద్దరు కొడుకులున్నారు."


"ఆ యిద్దరూ యిక్కడున్నారా?"

మాట మాటలోనే తుంబిచ్చినాయకుడి కుమారులిద్దరూ ముందుకి వచ్చారు.

వాళ్ళని చూడగానే పెద కృష్ణప్ప నాయనయ్య మనస్సు కరిగిపోయింది. "అనవసరంగా తిరుగుబాటు చేశారన్న కారణంగా మీ నాయనగారిని కఠినంగా శిక్షించడం జరిగిందేగాని, మాకు ఎవరిమీదా ద్వేషభావం లేదు. మిమ్మల్ని చూస్తుంటే నాకు ఎందుకో జాలివేస్తోంది. మీ నాయనగారిమీది కోపం కొద్దీ, మీకూ అపకారం తలపెడతామని ఎన్నడూ మీరనుకోవద్దు" అన్నాడు.

ఆ మాటలువిని సభలోనివారంతా మధురాపురాధీశ్వరుడి సహృదయతను ప్రశంసించారు.

కొన్నాళ్ళకు తుంబిచ్చి నాయకుడి





రాఘ్వాల్®
(చర్మవ్యాధులకు)
సీతాంజన్®
(పెయిన్ బామ్)
తయారు:- శ్రీరామ ఆయుర్వేద నిలయం
కత్తిపూడి- 533455, తూ. గో. జిల్లా (ఆంధ్ర)
స్టాకిస్టు
సౌత్ యిండియన్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్, పార్కు రోడ్డు, విజయవాడ-1

ఈ మారు లిద్దరూ పరమకుడి. వరంబూరు పాళెములకు అధికారులుగా నియమితు లయ్యారు. అందరూ హర్షించారు.

కాని కండి (సింహళ) రాజు మాత్రం మిత్రునిదుర్మరణ దుఃఖం నుంచి తేరుకోలేక పోయాడు. అతనిలో ప్రతీకారవాంఛ గూడుకట్టుకుంది. మధురాపురాధీశ్వరుడి మీద కత్తి కట్టాలనే అతను చివరికి నిశ్చయించు కున్నాడు. నలభై వేల మంది సైనికులతో యుద్ధరంగానికి దారి తీశాడు.

పెదకృష్ణప్ప నాయనయ్య రంగంలోకి దిగవలసి వచ్చింది. యుద్ధ భారాన్ని దళ వాయి చిన కేశవప్ప నాయడి భుజస్కంధాలపై వేశాడు.




యుద్ధం ప్రారంభ మయింది.

ఇరుపక్షాలవారు ధైర్యసాహసాలు ప్రద ర్శించారు. సింహళ వీరులు చాలామంది వీరస్వర్గం అలంకరించారు. విజయలక్ష్మి మధురను వరించింది. యుద్ధం ముగిసినట్లే అని అందరూ భావించారు.

కాని కండి రాజులోని సమరోత్సాహం తగ్గలేదు; ప్రతీకార వాంఛ అడుగంటలేదు. మళ్ళీ యుద్ధం చెయ్యాలనే నిశ్చయించాడు.

"మన పక్షంలో చాలా మంది వీర యోధులు మరణించిన విషయం తమకు తెలిసిందే. కనక యింతటితో యుద్ధం విర మించడం మంచిది." అని మంత్రులు ఆయనకి హితవు చెప్పారు.

"మధుర వీరులతో మనం పోరాడలేము. మనం బాగా దెబ్బతిన్నాము." అని విన్న వించారు సేనాధిపతులు.

అందరి మాటలూ పెడచెవిని పెట్టాడు కండి రాజు. మళ్ళీ యుద్ధం ప్రకటించాడు. ఎలాగో అరవై వేల మందిని కూడగట్టు కున్నాడు

ఆ యుద్ధంలోనూ విజయలక్ష్మి మధురను వరించింది. కండి రాజు యుద్ధ రంగంలో

మార్చి 5, 1983 విడుదల!

మాదిరెడ్డి సులోచన ఆఖరి రచన
కాంతిరేఖలు (డైరెక్ట్ నవల) రూ. 15/-

ఆమ్రపాలి (డైరెక్ట్ నవల) - లల్లాదేవి ........ రూ.13/-
దాంపత్య సంగీతం (ఆంధ్రపత్రిక సీరియల్) - కళ్యాణ్ సోమరాజ్ - రూ.11/-
పెళ్ళికూతురు (ఆంధ్రభూమి సీరియల్) - ఆకాశరాజు ........ రూ.15/-
జలకన్య (ఆంధ్రపత్రిక సీరియల్) - స్నేహానంద్ ........ రూ.9/-

జనవరి 1983 లో విడుదలయ్యాయి!
మల్లాది వెంకటకృష్ణమూర్తి
ఈ గంట గడిస్తే చాలు - రూ.17/-
మాదిరెడ్డి సులోచన
పూల మనసులు - రూ. 15/-
చివుకుల పురుషోత్తం
మహాపురుషార్థం - రూ.25/-
ఏది పాపం? రూ.15/-
రమణశ్రీ
అతీంద్రియ శక్తులు - రూ. 18/-
వసుంధర
మొక్కలు పిలుస్తున్నాయి - రూ.18/-

Ph: 63322.
శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ ప్రైజెస్
మ్యూజియం రోడ్
విజయవాడ-2

ఇవి చదివారా?
చందు సోంబాబు
కాష్మోరా రూ.21/-
కకుభ
జీవితం ఏమిటి - రూ 20/-
లల్లాదేవి
అగ్నికిరీటం రూ.15/-
ప్రేమకిరణాలు రూ.14-50
యార్లగడ్డ సరోజినీదేవి
జీవన సమరం రూ.17/-
అలల కడలి రూ.17/-
విజయలక్ష్మి మురళీధర్
మగాడికో నమస్కారం రూ.12/-

Rajjo Bachi

పుస్తకం ధరలో 1 రూపాయి తగ్గించి M.O. చేసిన వారికి, ఆ రూపాయికే V.P.P. ద్వారా పంపించగలము.

కన్ను మూశాడు. అతనితోపాటు ఎందరో వీరులు విగతజీవు లయ్యారు.

జైత్రయాత్ర సలిపి మధురకు తిరిగి వచ్చిన దళవాయి చినకేశవప్పనాయడికి అపూర్వ స్వాగతం లభించింది. అతన్ని పెద కృష్ణప్పనాయనయ్య కౌగలించుకుని తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు. అతని కెన్నో బహుమతులిచ్చి సత్కరించాడు. యుద్ధంలో పాల్గొన్న వీరవరేణ్యు ల్ని ప్రశంసించాడు.

ఈ విజయోదంతంవల్ల పెదకృష్ణప్ప నాయనయ్యకు పరిపాలనా బాధ్యత ఎక్కు వయింది. సింహళద్వీపంలో తన ప్రతినిధిని నియమించాలని ఆయన అనుకున్నాడు.

అప్పుడు పెద కృష్ణప్పనాయనయ్య తన 'బంధువు లందరిని సముఖాన్కి రప్పించి చూచి అందులో యోగ్యుడున్ను బుద్ధిమంతు డున్ను, మహా పరాక్రమశాలిన్ని ఆకార రేఖా మహారాజ లక్షణవంతుడైన తన బావ మరిది విజయగోపాల నాయనివారిని నీవు సింహళద్వీపానికి రాజుగా వుండుమని.పురో హితుని రప్పించి, మంచి దినమున్ను లగ్గమున్ను ముహూర్తమున్ను చూచి, ఆ దినమందు అచ్చటి గంగాజలమున్ను ఆదేశ మందు గల పుణ్యనదుల తీరములున్ను తెమ్మని అతన్కి అభిషేకం చేసి స్వర్ణ పట్టంమీద వ్రాయించి, లలాటమున ధరి యించ్చి........ అంబారిలో విజయగోపాల రాజును సవారిగమ్మని, సింహళ రాజుకు కలి గిన బిరుదులున్ను పాండ్య దేశాధిపతికి కలిగిన బిరుదులున్ను యిచ్చి...." విజయ గోపాల నాయనయ్యను సింహళంలో మధుర రాజ్యాధిపతి ప్రతినిధిగా నియమిం చాడు.



